క్లుప్తంగా

శానిటేషన్ మెటీరియల్ విడుదల చేయాలి

ఒంగోలు: ఎయిడెడ్ పాఠశాలలకు సమగ్రశిక్ష అభియాన్ డైరెక్టర్ శానిటేషన్ మెటీరియల్ విడుదల చేయాలని ఏపీ టీచర్స్‌గిల్డ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడూరి వెంకట్రావు, సీహెచ్ ప్రభాకరరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా ఎయిడెడ్ పాఠశాలల్లో కూడా పేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి వద్ద నుంచి అమ్మ ఒడి నిధులలో రూ.1000 విద్యాశాఖ అధికారులు కట్ చేస్తున్నారని, ఆ నిధులను ఎయిడెడ్ పాఠశాలలకు కూడా కేటాయించాలని కోరారు. తద్వారా రాష్ట్రంలోని 595 ఎయిడెడ్ పాఠశాలల్లో కూడా శానిటేషన్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు.

భక్తిశ్రద్ధలతో సాయిబాబా వార్షికోత్సవం



సాయిబాబా వార్షికోత్సవంలో పాల్గొన్న భక్తులు

చీమకుర్తి: సంతనూతలపాడులో సాయిబాబా వార్షికోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో సాయిబాబాకు అభిషేకాలు నిర్వహించారు. భక్తిగీతాలు ఆలపించారు. మట్టా వెంకట మురళీకృష్ణ ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు అన్నదానం చేశారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు టౌన్: గ్రామీణ ప్రజలకు వైద్య సేవలందిస్తున్న 104 సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం 104 ఉద్యోగుల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలం ప్రసంగిస్తూ 104 ఉద్యోగుల పోరాటానికి సీఐటీయూ అండగా నిలుస్తుందన్నారు. సిబ్బంది పట్ల యాజమాన్యం పనితీరు సరిగా లేదని, పీఎఫ్, ఈఎస్ఐ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పారు. యాజమాన్యం తీరు మారకుంటే భవిష్యత్తులో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగుల ఈపీఎఫ్, ఈఎస్ఐలను సరిదిద్దాలని కోరారు. సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, వర్మ, రవీంద్ర, రమేష్, భాస్కర్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాళ్లపాడు నీటిమట్టం 13.8 అడుగులు

లింగసముద్రం: రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం ఆదివారం సాయంత్రానికి 13.8 అడుగులకు చేరుకున్నట్లు ప్రాజెక్టు డీఈ లక్ష్మీనారాయణ తెలిపారు. తుఫాను ప్రభావంతో కురిసిన వర్షానికి 4 అడుగులు మాత్రమే ప్రాజెక్టుకు వచ్చినట్లు చెప్పారు. వర్షానికి ముందు 9.7 అడుగులు ఉన్నట్లు చెప్పారు. పూర్తి సామర్థ్యం 21 అడుగులు కాగా ప్రస్తుతం 13.8 అడుగులు మాత్రమే నీరు చేరింది. గత నాలుగేళ్ల నుంచి ప్రాజెక్టు నీటి మట్టం పూర్తి సామర్థ్యం ఉండడంతో కుడి, ఎడుమ కాలువల పరిధిలోని ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. అయితే రెండేళ్లు వరి, రెండేళ్లు పత్తి పంటను రైతులు సాగు చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా సోమశిల జలాలు ప్రాజెక్టుకు వచ్చాయి. ఈ సంవత్సరం సోమశిల జలాశయంలో నీరు తక్కువగా ఉండడంతో ఉత్తర కాలువకు నీటిని విడుదల చేయలేదు. తుఫాన్ ప్రభావాలతో భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నీరు చేరినట్లైతే రైతులు వరినార్లు పోసేందుకు సిద్ధంగా ఉన్నారు.

పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఒంగోలు ఎంపీడీవో అజిత



ఉలిచిలో మాట్లాడుతున్న ఎంపీడీవో అజిత

ఒంగోలు రూరల్: సంక్షేమ పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండటం ద్వారా సరైన సమయంలో అర్హులకు లబ్ధి చేకూరుతుందని ఒంగోలు ఎంపీడీవో పి.అజిత అన్నారు. మండలంలోని ఉలిచి గ్రామానికి ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రథం చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ మంచు మురళి అధ్యక్షత వహించగా కార్యదర్శి సురేష్‌కుమార్ కన్వీనర్‌గా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ ఒక దేశంగానీ, ఒక రాష్ట్రంగానీ అభివృద్ధి చెందాలంటే పరస్పర సహకారం ఉండాలన్నారు. అప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. సువిశాల భారతదేశంలో రాష్ట్రాలన్నీ అభివృద్ధి చెందితేనే దానిని దేశాభివృద్ధిగా పరిగణిస్తారని అన్నారు. ఏపీఎం గోపీనాథ్ పలు పథకాల గురించి మహిళలకు వివరించారు. ఒంగోలు ఏవో కిషోర్‌బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం గురించి వివరించారు. నానోఫెర్టిలైజర్స్ వాడకం, డ్రోన్‌ల వినియోగం, పంట నష్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారం గురించి తెలిపారు. కరవది పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.వాణి మాట్లాడుతూ ఆయుష్మాన్‌భారత్, టీబీ కంట్రోల్ ప్రోగ్రాం, క్షయ వ్యాధి నిర్మూలన సంస్థల పనితీరు, పుట్టిన బిడ్డ మొదలు వృద్ధుల వరకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి సభలో వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎలిజబెత్‌రాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయశాఖ ప్రతినిధి రాధా శింగమనేని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక మొత్తంలో పంట దిగుబడులు పొందడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ స్థాయిలో అందజేస్తున్న సబ్సిడీల గురించి వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు మదన్‌మోహన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, ఒంగోలు ఇన్‌చార్జ్ యోగయ్యయాదవ్, జిల్లా పార్లమెంట్ ఇన్‌చార్జ్ శగ్గం శ్రీనివాసరావు, బొద్దులూరి ఆంజనేయులు, వీఆర్‌వో రాఘవరావు పాల్గొని మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

బొద్దులూరివారిపాలెంలో...

గ్రామంలో సర్పంచ్ కవిత అధ్యక్షతన కార్యదర్శి భారతి కన్వీనర్‌గా వ్యవహరించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఎంపీడీవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పథకాల లబ్ధిదారులను గుర్తించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది, వలంటీర్లపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్‌భారత్ కార్డులు అందజేశారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. పీఎం మోదీ ప్రసంగాన్ని లైవ్‌లో చూపించగా రథంపై ఉన్న డిజిటల్ స్క్రీన్ ద్వారా పథకాలకు లబ్ధి పొందే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ వాణి, ఏవో కిషోర్‌బాబు, హౌసింగ్ ఏఈ పృథ్వీ, ఏడీ ప్రభాకర్, సూపర్‌వైజర్ ఎలిజబెత్‌రాణి, ఏపీఎం గోపీనాథ్, డ్వాక్రా సంఘాల వీవోఏలు, కరవది హెల్త్ సూపర్‌వైజర్ మాధవి, హెచ్‌ఈవో కృష్ణారెడ్డి, అంగన్‌వాడీ, వైద్యారోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు. అనంతరం బొద్దులూరివారిపాలెంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని రాధా శింగమనేనితో కలిసి ఒంగోలు ఎంపీడీవో, కరవది పీహెచ్‌సీ డాక్టర్, తదితరులు సందర్శించారు.

బాలినేనికి ఘన స్వాగతం



బాలినేనికి స్వాగతం పలుకుతున్న పెద్దదోర్నాల మండల నాయకులు

పెద్దదోర్నాల: కార్తీక మాసం ఆఖరి సోమవారాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆదివారం సాయంత్రం శ్రీశైల పుణ్యక్షేత్రానికి తరలి వెళ్లారు. మార్గమధ్యంలో పెద్దదోర్నాలలో మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, యర్రగొండపాలెం వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి బాలినేని దంపతులకు స్వాగతం పలికారు. షేక్ అబ్దుల్ మజీద్ సోదరులు బాలినేని దంపతులకు సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం బాలినేని కుటుంబ సభ్యులకు తమ సొంత హరివిల్లు రిసార్ట్స్‌లో అల్పాహారం ఏర్పాటు చేశారు. బాలినేనితో మండల నాయకులు కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో పెద్దారవీడు మండల అధ్యక్షుడు పోలిరెడ్డి కృష్ణారెడ్డి, పెద్దదోర్నాల మండల ఉపాధ్యక్షుడు ఒంటేరు నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, కిరణ్ కిశోర్ కుమార్, షేక్ అబ్దుల్ కరీం, మొద్దు తిరుపతిరావు, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, వల్లభనేని పవన్‌కుమార్, వెన్నా వెంకిరెడ్డి, వైయస్సార్ సీపీ జిల్లా జాయింట్ సెక్రటరీ పడిదెపు మస్తాన్, న్యామతుల్లా బేగ్ ఉన్నారు.



శ్రీశైలంలో స్వామివారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల బాలినేని శ్రీనివాసరెడ్డి దంపతులు, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ చెప్పల్లి కనకదుర్గ తదితరులు

గాంధీ పార్కులో.. పుస్తకాలు చదవడం మాకిష్టం



కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

ఒంగోలు మెట్రో: మరో గ్రంథాలయం ఉద్యమంలో భాగంగా స్థానిక రంగారాయుడు చెరువు వద్ద గల గాంధీ పార్కులో ఆదివారం సాయంత్రం చిన్నపిల్లలకు వినూత్న రీతిలో పుస్తకాలు చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ కొర్రపాటి సుధాకర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు, పెద్దలకు పుస్తకాలను పరిచయం చేయడం చాలా మంచి విషయమని అన్నారు. కథా రచయిత రహమతుల్లా కథలను హావభావాలతో చదివి పిల్లలకు అర్థమయ్యే రీతిలో వినిపించారు. నవలా రచయిత శ్రీరామ కవచం సాగర్ మాట్లాడుతూ పెద్దలందరూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కథా రచయిత నల్లూరి కాంతి, యువభారత్ ఫౌండేషన్ వంశీ, ఓపీడీఆర్ సుధాకర్, పి.సుబ్బారావు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నారులకు బెల్టు పరీక్షలు



రెడ్‌బెల్టులు పొందిన చిన్నారులు

ఒంగోలు: కరాటే పోటీల్లో భాగంగా స్థానిక గౌతమ్ మోడల్ స్కూల్ చిన్నారులకు ఆదివారం బెల్టు పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి జూనియర్ రెడ్ బెల్ట్స్ ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా బాపట్ల జిల్లా జపాన్ కరాటే కార్యదర్శి కె.రఘునాథబాబు హాజరవగా, జిల్లా జపాన్ కరాటే అధ్యక్షుడు టి.శ్రీనివాసరెడ్డి, స్కూల్ డీన్ అలెక్స్, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బెల్టులు పొందిన బాలురు...

బాలురు : టి.మహేష్, జి.కుషాల్‌గుప్తా, డి.ఆశిష్, ఎంఎస్ఎన్ ఆశిష్, బి.కుషాల్‌రెడ్డి, పీఆర్ఎల్ అనురూప్, ఎం.రోషన్‌సాయి, జి.సాయిరాం శౌర్య, ఎల్.విక్రాంత్, కె.అభినందన్, జె.రుత్విక్‌బాబు, ఎ.లిఖిత్‌సాయి నందన్.

బాలికలు : ఎం.కీర్తి, కె.యోషిత, ఎస్.లాస్యప్రియ, ఎస్.కోమలి, ఎం.దేవాన్షిక, కె.లియోన, టి.జ్యోషిక.

నందీశ్వరునికి పంచామృతాభిషేకం



నందీశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆలయ నిర్వాహకులు, అర్చకులు

ఒంగోలు మెట్రో: కార్తీక మాసం సందర్భంగా స్థానిక గంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం నందీశ్వరునికి శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం, భస్మ, చందన, హరిద్ర, కుంకుమాభిషేకం, మహా మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శంకరమంచి రామకృష్ణ, శంకరమంచి ప్రసాదశాస్త్రి యాజ్ఞీకంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. శైవక్షేత్రంలో నిత్య కార్యక్రమంలో భాగంగా మహాగణపతి పూజ, అన్నపూర్ణాదేవికి కుంకుమార్చన, స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు నందీశ్వర స్వామి అభిషేకాన్ని తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు కార్య నిర్వహణ అధికారి డి.రజనీకుమారి, ధర్మకర్తల మండలి సభ్యులు కుర్రా ప్రసాద్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకుడు బేతంశెట్టి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న వైద్యాధికారిణి రమ్యజ్యోతి

ఉలవపాడు: కేంద్రప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కరేడు పీహెచ్‌సీ వైద్యాధికారి రమ్యజ్యోతి అన్నారు. ఉలవపాడుతోపాటు మన్నేటికోట గ్రామాల్లో వికసిత్ సంకల్పయాత్ర వాహనం విచ్చేసిన సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలియచేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన కెజీబీవీ, సమగ్ర శిక్షానిర్వహణ, మోడల్‌స్కూల్స్ లాంటి వాటి ద్వారా విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. వృత్తి విద్యాశిక్షణ లాంటి కార్యక్రమాలతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం తోపాటు బాలికా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటి గురించి అవగాహన కల్పించుకోవాలని తెలియచేశారు. అనంతరం పీఎంవై కార్డులు అందచేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రసాదరావు, సర్పంచ్ నాగలక్ష్మి, వ్యవసాయాధికారి తిరుమల జ్యోతి, పంచాయతీ కార్యదర్శి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం



కాన్పు తదనంతరం తల్లి బిడ్డలతో అంబులెన్స్ సిబ్బంది

వలేటివారిపాలెం: మండలంలోని నూకవరం గ్రామానికి చెందిన మల్లెం కొండమ్మ రెండవ కాన్పు పురిటి నొప్పులు రావడంతో కుటుంబసభ్యులు 108కి ఫోన్ చేయడంతో అంబులెన్స్ సిబ్బంది గ్రామానికి చేరుకొని కొండమ్మను కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకుతరలించారు. అక్కడి నుంచి కాన్పు నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలిస్తున్న క్రమంలో నొప్పులు రావడంతో అంబులెన్స్ సిబ్బంది మార్గమధ్యంలోఅంబులెన్స్ లోనే కాన్పు చేశారు. ఆడబిడ్డ పుట్టిందని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉండటంలోఅంబులెన్స్ సిబ్బంది ఈఎన్‌టీ మేనకప్రసాద్, డ్రైవర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



సదస్సులో ప్రసంగిస్తున్న సిద్ధాంబి

ఒంగోలు టౌన్: ప్రతిఒక్కరూ మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు షేక్ సిద్ధాంబి అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని దేవుడు చెరువు వద్ద గల వేదిక ఫౌండేషన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించనున్నామని ఆమె తెలిపారు. దేశంలోని పౌరుల హక్కులను కాపాడేందుకు జాతీయ మానవ హక్కుల కమిషన్ బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. పౌరుల హక్కుల పరిరక్షణ కోసం హ్యూమన్ రైట్స్ పాటుపడుతోందని జిల్లా అధ్యక్షుడు గురువారెడ్డి చెప్పారు. పట్రా కోటి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో చల్లా నాగేశ్వరమ్మ, రమాదేవి, శాంతిరాజు, రఘు, రావూరి సదానందరావు, అవ్వారు సుబ్బారావు పాల్గొన్నారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధనలు



కార్తీక వన సమారాధనలో పాల్గొన్న బ్రాహ్మణులు

ఒంగోలు మెట్రో: కార్తీక మాసం ముగింపు సందర్భంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి నిర్వహణలో స్థానిక ఫ్యాన్సీ గూడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో సుమారు 1500 మంది బ్రాహ్మణులతో మధ్యాహ్నం పన్నెండు గంటలకు వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు సీవీఎల్ సుబ్రహ్మణ్యం, కార్యదర్శి గంజం రంగనాథ్, సమితి సభ్యులు పాల్గొన్నారు. స్థానిక సంతపేట షిరిడీ సాయిబాబా మందిరంలో భక్త మార్కండేయ పద్మశాలీల కమిటీ ఆధ్వర్యంలో వన సమారాధన జరిగింది. స్థానిక దక్షిణ బైపాస్ రోడ్డులోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో వెయ్యి మంది విశ్వబ్రాహ్మణుల కుటుంబాలతో సమారాధన నిర్వహించారు. స్థానిక బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వినాయకస్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో వన సమారాధన నిర్వహించారు.

వైభవంగా కాళహస్తీశ్వరుని కల్యాణం



కాళహస్తీశ్వరునికి ప్రత్యేక పూజలు

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు గ్రామంలో వెలసియున్న కాళహస్తీశ్వరస్వామి కళ్యాణం ఆదివారం కన్నులపండువగా జరిగింది. కార్తీకమాసం సందర్భంగా జ్ఞానప్రసూనాంబ కాళహస్తీశ్వరునికి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరిపారు. వేదపండితులు ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ భక్తజన సమూహం మధ్య మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ తాళిబొట్టు భక్తులకు చూపించి కళ్యాణం జరిపించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు అందించారు.



కల్యాణం తిలకిస్తున్న భక్తులు

కనులపండువగా అయ్యప్ప అంబళిపూజ



అశ్వాలపై స్వామివార్ల ఉత్సవమూర్తుల గ్రామోత్సవం



భజన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

పామూరు: స్థానిక అయ్యప్ప ఆలయం వద్ద హరహరసుతుడు అయ్యప్ప అంబళిపూజ ఆదివారం రాత్రి కన్నులపండువగా నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యప్ప ఆలయం వద్ద నుంచి అయ్యప్ప, విఘ్నేశ్వరుడు, సుబ్రమణ్యేశ్వరస్వామి, వెంకటేశ్వర స్వామి, లక్ష్మీదేవిల పంచలో విగ్రహమూర్తులకు 5 గుర్రాలపై అయ్యప్పమాల ధారులు పట్టణంలోని ప్రధానవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. వారితో పాటు మరికొంతమంది మాలదారులు తలపై కలశాలతో, మహిళలు జ్యోతులతో గ్రామోత్సవంలో పాల్గొనగా కేరళ వాయిద్యాలు, ప్రత్యేక ఆకర్షణంగా నిలిశాయి. అంబళిపూజ సందర్భంగా అరటిబోదెలతో నిర్మించిన ప్రత్యేక మండపాలలో ఉత్సవం నిర్వహించిన దేవతామూర్తులను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప పడిపూజ సందర్భంగా గురుస్వామి కార్తీక్, పట్టాబి వేదమంత్రాలతో అయ్యప్ప ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం మెట్లపూజ నిర్వహించి పడిని వెలిగించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయగా వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు, ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్ మాలదారులకు భిక్ష ఏర్పాటు చేశారు. పడిపూజల్లో దేవస్థాన గౌరవాధ్యక్షుడు విశ్వనాథుని మణికంఠ సత్యనారాయణ, రెడ్డిసంఘం నాయకులు భైరెడ్డి జయరామిరెడ్డి, చైర్మన్ గుత్తి వెంకట రాజా, కావేటి సుబ్బయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, మలినేని శ్రీను, నాయకులు భక్తులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు అండగా ఉంటాం

- పొగాకు బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు



కాకుటూరివారిపాలెంలో పొగాకు తోటలను పరిశీలిస్తున్న బోర్డు ఈడీ శ్రీధర్‌బాబు

టంగుటూరు: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పొగ తోటలకు బోర్డు నుంచి సహాయక సహకారాలు తప్పనిసరిగా అందజేస్తారని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు అన్నారు. స్థానిక వేలం కేంద్రం పరిధిలోని జమ్ములపాలెం, కాకుటూరివారిపాలెం, పాలేటిపాడు, తుమాడు, కె. ఉప్పలపాడు గ్రామాల్లో దెబ్బతిన్న పొగాకు తోటలను ఆదివారం శ్రీధర్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈడీ శ్రీధర్‌బాబు రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసున్నారు. తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన తోటల్లో వర్షం నీటిని తొలగించి, బోర్డు వారి సూచనల మేరకు తగిన మోతాదులో మందులు పిచికారీ చేయాలని సూచించారు. తీవ్రంగా దెబ్బతిన్న పంటలను అంచనా చేసి పొగాకు బోర్డు నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు మెంబర్ బొడపాటి బ్రహ్మయ్య, ఆర్ఎం లక్ష్మణరావు, వేల నిర్వహణాధికారులు అట్లూరి శ్రీనివాసరావు, రామాంజనేయులు, ఎస్జీఓ సిద్ధరాజు, రైతు నాయకులు, పొగాకు బోర్డు క్షేత్ర స్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.